# కోలాథింసా ః కోలాధండారి

ఈ నృత్యం థింసా నృత్యాన్ని పోలి ఉంటుంది. ౨ మంది గిరజన స్త్రీలు రంగుల చీరలతో కాళ్లకు గజ్జెలు, కొప్పులో పూలు పెట్టుకొని డోలు వాద్యానికి అనుగుణంగా నృత్యం చేస్తారు.

ఇది గిరిజన నృత్యం. పండుగలకు, గ్రామంలో భూమిని దున్ని విత్తులు చల్లేటప్పడు ఈ నృత్యాన్ని చేస్తారు. ఈ నృత్యం ప్రత్యేకముగా ప్రకృతిమాత కరుణ కోసం, వర్షాలు కురిపించి పంటలు బాగా పండించమని వేడుకుంటూ చేసే నృత్యం. ఈ నృత్యం థింసా నృత్యంతో కొంతపోలిక ఉన్నప్పటికీ ఈ కళారూపానికి ఒక ప్రత్యేకత ఉంది. ముఖ్యంగా ఈ నృత్యంలో ఉపయేగించే డోల్లు చాలా పొడవుగా వుంటాయి.

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థవారు ఈ నృత్యాన్ని ఆదరించి ప్రోత్సహిస్తున్నారు.